01ATP02F_01ATP02F.qxd 02-12-2024 PM 10:38 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 03 డిశంబర్ 2024 పేజీలు : 04

# ఏపీ ప్రభుత్వం యువతను మద్యంకు బానిసలు చేస్తోంది

## - కాంగ్రెస్ జిల్లానేతలు ధ్వజం అనంతపురంలో నిరసన ర్యాలీ




కాంగ్రెస్ నాయకులు నిరసన తెలియజేస్తున్న దృశ్యాలు

**అనంతపురం, డిసెంబర్ 2, (ప్రభాతవార్త బ్యూరో)**
జిల్లా క అనంతపురం నగరంలో ప్రధాన వీధుల్లో సోమవారం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పోస్టర్లు, బ్యానర్లు పట్టుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. అవినీతి ఆరోపణలుకుంటున్న పారిశ్రామికవేత్త అదానిని అరెస్ట్ చేయాలని, రాష్ట్రంలో డ్రగ్స్ నిషేధించాలని, యువతను మద్యం బానిసలు కాకుండా చూడాలని కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు గోగుల మూర్తి అధ్యక్షతన జిల్లా యూత్ కాంగ్రెస్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన రెడ్డి, ఐ.వై.సి. యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మమత నాగిరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంఛార్జి కిషోర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యువజన కాంగ్రెస్ కమిటీ కార్యకర్తలకు, నాయకులకు యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ కమిటీని జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేసే దిశగా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులకు దిశా దేశానిర్దేశం చేశారు. కేంద్రంలో రాకముందు వచ్చినటువంటి హామీలను మరిచి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం , రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం యువతకు మద్యానికి బానిసలు చేస్తూ, ఉద్యోగాలు మరిచి డ్రగ్స్ కు అలవాటు పడేలా చేస్తున్న కేంద్ర వైఖరి పై మండిపడ్డారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరి రాయల్, ప్రసాద్ రెడ్డి, షఫీ, రామాంజనేయులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

# తొందరలో టెండర్లు పిలిచి పంప్‌హౌస్ పనులను మొదలు పెడతాం

## - రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పన్నుల శాసనసభల వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్




అధికారులతో మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**బెలుగుప్ప, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
తొందరలో టెండర్లు పిలిచి పంప్‌హౌస్‌పనులన్నింటినీ మొదలుపెడతామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పన్నుల శాసనసభల వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేవవ్ పేర్కొన్నారు. సోవమారం మండలపరిధిలోని కోనాపురం గ్రామం వద్ద గల పంప్‌హౌస్‌ను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హంద్రీనీవా 11వ పంప్ హౌస్ పనులు దాదాపు ఐదు సంవత్సరాలుగా ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా ఆగిపోయిందన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు 2014నుంచి 2019 కోనాపురం గ్రామం వద్ద ఉన్నపంప్ హౌస్ పనులను ప్రారంభించారన్నారు. విద్యుత్ పనులను సైతం సిద్దంగా పెట్టడం, ఇందుకు సంబంధించిన భూసేకరణ పనులను కూడా చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఒక్క మీటర్ కరెంటు లైనుగాని, పైప్‌లైన్‌గాని వేయడం జరగలేదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పంప్‌హౌస్‌లో చాలా సమస్యలు వచ్చాయని, ఇంటర్ డిపార్ట్‌మెంట్ సమస్యలు వచ్చాయని, ఒక వైపు విద్యుత్‌శాఖ, హంద్రీనీవా భూసేకరణకు సంబంధించిన రెవెన్యూ శాఖ, అన్ని శాఖలు రావాలని , కలిసి కట్టుగా సమావేశం ఏర్పాటు చేశారు. పంప్‌హౌస్‌కు సంబంధించిన సబ్‌స్టేషన్‌నిధులు విడుదల చేయడంజరిగిందన్నారు. దీనికిసంబంధించిన నిధులు సైతం విడుదలచేశామన్నారు. ప్రతిపాదనలు పాతవే ఉన్నాయని, గత ఐదేళ్లలో కనీసం ప్రతిపాదనలు కూడా తయారు చేసి ప్రభుత్వానికి పంపలేని పరిస్తితి లేదన్నారు. ఉన్న ప్రతిపాదనలకే పాతధరలకే నిధులు విడుదలచేశామని, అదనంగా పెరిగిన ధరలు ఏమైతే ఉన్నాయో వాటిని రివైజ్ చేసుకుని టెండర్ల పనులను ప్రాసెస్ చేయాలని అన్నారు. 12కిలోమీటర్లు విద్యుత్‌లైన్ వేయాలని ఒక సబ్ స్టేషన్‌కట్టాలని, ఆ సబ్‌స్టేషన్‌లో 5కెవి ఎంవిఏ ట్రాన్స్ ఫార్మర్లను కూడా వేగంగా వచ్చే పరిస్థితి లేదని, 3.5 కిలోమీటర్ల స్టీల్‌పైపులు వేయాలని, ఇందులో ఏ ఒక్కటి ఆగిపోయినా పనులు జరగవని, ఆ పనులన్ని చేయడానికి కాంట్రాక్టర్లను సమావేశానికి పిలిచానని, వారికి ఉన్న సమస్యలను తొలగించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అధికారులంతా వారివారి శాఖల పరిధిలో ఉన్న సమస్యలను అవగాహన చేసుకుని అడుగులు వేయాలన్నారు. త్వరలో టెండర్లు పిలిపించిపనులన్నీ మొదలు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, హంద్రీనీవా అధికారులు, మండల కన్వీనర్ ప్రసాద్, మురళీ, పెద్ద తిప్పయ్య, మల్లికార్జున, రాధకృష్ణ, ఎరిస్వామి, సునీల్, బాలాజీ, మనోహర, లక్ష్మినారాయణ, తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనంతలో 8 కోట్లకు కుచ్చు టోపి

## - బాధితులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు - డబ్బులు ఇవ్వకపోగా ఇతర పేర్లు చెప్పి బెదిరిస్తున్నారని ఆరోపణ

## - తమకు న్యాయం చేయాలని బాధితుల వినతి



ఎస్‌పి కార్యాలయంలో ఫిర్యాదు చేసి బయటకు వస్తున్న బాధితులు

**అనంతపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో**
అనంతపురం నగరంలోని 2వ రోడ్డులో నివాసం ఉంటున్న కొందరు తమకు రూ.8కోట్లు కుచ్చు టోపి పెట్టారని, తమ డబ్బులు తమకు ఇవ్వకపోగా ఇతరుల పేర్లు చెప్పి మమ్మల్ని బెదిరిస్తున్నారని, పలువురు బాధితులు సోమవారం అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నగరంలోని 3వ పట్టణ పోలీస్‌స్టేషన్‌తోపాటు అనంతపురం ఎస్పీ కార్యాలయంలో కూడా బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితులు ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం నగరంలో 2వ రోడ్డులో 2-144ఎలో నివాసం ఉంటున్న ఓసూరు మల్లికార్జున, ఓసూరు రాజేశ్వరి, ఓసూరు రాఘు వేంద్ర, ఓసూరు మంజుళ అనే ఒకే కుటుంబ సభ్యులు వారి ఇంటి నిర్మా ణం కోసం స్థిరా స్తుల అభివృద్ధి, ఇతర కుటుంబ అవసరాల కోసం ఫిర్యాదులో పేర్కొన్న వారితో అప్పులు తీసుకున్నారు. తీసుకున్న అప్పులు మళ్లీ ఇవ్వమని అడిగితే గత మూడేళ్ల నుంచి అదిగో ఇదిగో ఇస్తామని కాలయాపన చేస్తున్నారే తప్పా మాకు డబ్బులు ఇవ్వలేదని బాధితులు పేర్కొన్నారు. బాధితులం అందరం ఫిర్యాదులు పేర్కొన్న వారందరివీ కలిపి అసలు వడ్డీతో సహా దాదాపు 8 కోట్లు రూపాయలు తమకు బాకీ పడ్డారని ఆ డబ్బు విషయంలో ఈ నలుగురిని నిలదీసి అడుగగా ఆర్థిక ఇబ్బందుల వల్ల అంత చెల్లించలేమని దాదాపు 4.5 కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్తిని మా అందరి బాకీలు చెల్లించేందుకు అంగీకరించారని అందులో భాగంగా అప్పు ఇచ్చిన వారుకానీ, ఇతరులు కానీ మా ఆస్తులను కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తే ఎటువంటి తగాదాలు లేకుండా రిజిస్ట్రార్ చేయిస్తామని ఆ నలుగురు ఒప్పుకున్నారని బాధితులు తెలిపారు. ఆ విధంగా విచ్చన డబ్బుతో మేమందరం ఇచ్చిన అప్పు దామాషా ప్రకారం తీసుకునేందుకు బాధితులమైన మేము సమ్మతించామన్నారు. అయితే ఇప్పుడేమో వారి చిరాస్థితి కొనుగోలు చేసే వారికి సంబంధిత ఆస్తిని చూపించడానికి వెళ్తే తమను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని మమ్మల్నే వివిధ రకాలుగా బెదిరిస్తూ ఎదురు దాడికి దిగుతున్నారని జిల్లా ఎస్పీకి సమర్పించిన ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు. ఆ నలుగురికి అప్పులు ఇచ్చిన వారిలో రిటైర్డ్ అయిన ఉద్యోగులు, వితంతువులు, మధ్య తరగతి వారు ఆడ పిల్లల పెళ్లి కోసం దాచుకున్నవారు, పిల్లల చదువుకొరకు దాచుకున్న వారు ఉన్నారని బాధితులు పేర్కొన్నారు. ప్రస్తుతం డబ్బులు ఇవ్వకపోగా ఓసూరు రాఘువేంద్ర అనే వ్యక్తి ఎవరెవరి పేర్లు చెబుతూ తమనే బెదిరిస్తున్నారని, అప్పులు అడుగుతారనే కారణంతో చెల్లించకుండా తప్పించుకుని తిరుగుతున్నారని, ఇప్పటికైనా ఆ ఫిర్యాదు మేరకు తగిన విచారణ చేసి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. బాధితుల్లో గౌరిశంకర్, ప్రసన్న, తుమ్మలనారాయణస్వామి, పార్థసారథి, ఆర్.భారతి, సురేంద్రబాబు, శ్రీదేవి, గురు, రవీంద్ర, కె.రవిశేఖర్‌రెడ్డి, ఎం.ఉషాదేవి, పుల్లారెడ్డి, చెంద్రాయుడు, చలపతి తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్




అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ , పాల్గొన్న అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఒ ఏ.మలోల, ఎస్‌డిసి శిరీష, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 380 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోగా తక్షణమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పిజిఆర్‌ఎస్ అర్జీలపై నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతగా పరిష్కరించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేసిన జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగానప్రశంసించారు. పెన్షన్ల పంపిణీలో బాగా పనిచేసిన డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్యను జిల్లా కలెక్టర్ అభినందించారు. అభివృద్ధి పనులపై అధికారులు ఉత్తమంగా పనిచేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారుల మధ్య మంచి సమన్వయం వుందని భవిష్యత్తులో నిర్వహించే ఏ కార్యక్రమానికైనా ప్రణాళిక అనేది ముఖ్యమన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, అన్ని కార్యక్రమాలు, పథకాల్లో జిల్లా ప్రగతి ముందంజలో వుండాలన్నారు. జిల్లా అధికారుల టీం జిల్లా అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్‌కుమార్, జెడ్‌పి సిఇఓ వెంకటసుబ్బయ్య, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సైనిక్ సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, ఎల్‌డిఎం నర్సింగరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ జెడి ప్రతాప్‌సూర్యనారాయణరెడ్డి, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలీంబాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసి ఆర్‌ఎం సుమంత్ ఆర్.ఆదోని, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, డిసిఓ అరుణకుమారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, పిజిఆర్‌ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఏదైనా సాధ్యం

## - విద్యార్థులు బాగా చదువుకోవాలి - లక్ష్యం నిర్దేశించుకుని సాధనకు కృషి చేయాలి

## - ప్రభుత్వ వసతి గృహాలను పటిష్టపరుస్తాం - విద్యార్థుల సంక్షేమంపై వార్డెన్లు శ్రద్ధ పెట్టాలి

## - సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త**
పేదరికంపై విజయం సాధించాలన్నా.. సమాజంలో గౌరవ మర్యాదలు పొందాలన్నా, ఉన్నతస్థానంలో స్థిరపడాలన్నా విద్యతోనే సాధ్యమని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు (డీడీ) ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. అల్లరి శ్రుతిమించకుండా, క్రమశిక్షణతో నడుచుకుంటూ చదువుకుంటే సాధించలేనిది ఏదీ లేదని స్పష్టం చేశారు. ప్రభాత వార్తకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాలు, విద్యార్థుల లక్ష్యాలు తదితర అంశాలతో పాటు ఆయన ఈస్థాయికి చేరుకున్న వైనం గురించి విపులంగా వివరించారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే...

**కుటుంబ నేపథ్యం :** మాది కడప జిల్లా పోరుమామిళ్ల స్వగ్రామం. తల్లిదండ్రులు నారాయణమ్మ, పోలిరెడ్డి. నాన్న బిజినెస్‌మేన్. నాతో పాటు ఒక సోదరి ఉన్నారు. ఆమె సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. నా భార్య గృహిణి. మాకు ఇద్దరు కుమారులు సంతానం. ఒకరు ఐదో తరగతి, ఏడో తరగతి చదువుతున్నారు.

**విద్యాభ్యాసం :** నా ప్రాథమిక విద్య (ఒకటి నుంచి ఐదు వరకు) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చదువుకున్నాను. ఇక ఆరు నుంచి పదో తరగతి వరకు ప్రైవేటు పాఠశాలలోను, ఇంటర్మీడియెట్ నెల్లూరులోని రత్నం జూనియర్ కాలేజీలో సాగింది. తిరుపతి అగ్రికల్చర్ కాలేజీలో బీఎస్సీ పూర్తి చేశాను. ఆ తర్వాత పీజీ (ఎంబీఏ)బెంగళూరులో చేశాను.

**ఆనాడే నిర్ణయించుకున్నా :** నేను డిగ్రీ చదువుతున్న సమయంలోనే మా ఇంట్లోనూ ఒకరు గ్రూప్-1 అధికారి ఉండాలని నిర్ణయించుకున్నా. ఎంత కష్టమైనా సరే ఆ స్థాయికి చేరాలనుకున్నా. అయితే కోచింగ్‌ల చుట్టూ తిరగడం కన్నా సొంతంగా ప్రిపేర్ అవుదామనుకున్నా. ఆ విధంగానే సొంతంగా చదివి 2012లో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ వెలువడగానే దరఖాస్తు చేశాను. 2013లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాను. ఇంటర్వ్యూలోనూ నెగ్గాను. అయితే అనివార్య కారణాల వల్ల ఆ నోటిఫికేషన్‌ను కోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత 2016లో రీఎగ్జామ్ నిర్వహించారు. అదే పట్టుదలతో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించి.. 2017లో మెయిన్స్‌కు ఎంపికయ్యాను.



డీడీ ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి

**ఉద్యోగ ప్రస్థానమిలా :** 2018లో ఇంటర్వ్యూలో ఎంపికయ్యాక సాంఘిక సంక్షేమ శాఖలో డీఎస్‌డబ్ల్యూఓ పోస్టు వచ్చింది. గుంటూరులో ఆరు నెలల శిక్షణ పొందాను. 2019 నుంచి 2020 వరకు ఏలూరు జిల్లా అధికారిగా విధులు నిర్వర్తించాను. 2020 నుంచి 2021 వరకు సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయంలో పనిచేశాను. ఆ తర్వాత 2023 వరకు కర్నూలు డీడీగా కొనసాగాను. అక్కడే 2024 నవంబర్ వరకు కుడా (కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) వైస్ చైర్మన్‌గా పనిచేశాను. నవంబరు ఆరో తేదీ అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు (డీడీ)గా బదిలీ అయ్యాను.

**ఆర్డీఓ పోస్టు మిస్సయ్యా :** నాకు ఆర్డీఓ కావాలనేది కోరిక. అయితే 2010లో తొలిసారి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయ్యాను. అగ్రికల్చర్ అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేశాను. కానీ ఆర్డీఓ పోస్టుపైనే నాగురి. అందుకే గ్రూప్స్‌కు ప్రిపేరయ్యాను. 13వ ర్యాంకు వచ్చింది. 12వ ర్యాంకు వరకు ఆర్డీఓ పోస్టు ఉండేది. త్రుటిలో చేజార్చుకున్నా. అయినా పట్టు వీడలేదు. 2018 నోటిఫికేషన్ వెలువడినపుడు మళ్లీ పరీక్ష రాశాను. అయితే ఆ నోటిఫికేషన్‌ను కోర్టు రద్దు చేయడంతో ఆ పోస్టును మళ్లీ మిస్సయ్యా.

**లక్ష్యం ఉన్నతంగా ఉండాలి :** చదువు పూర్తి చేసిన యువత ఉద్యోగం సాధించాలనే లక్ష్యం ఉన్నతంగా ఉండాలి. అందివచ్చిన ఏ అవకాశాన్నీ వదులుకోరాదు. జాబ్ నోటిఫికేషన్లను పరిశీలిస్తూ దరఖాస్తు చేస్తుండాలి. ఆ తర్వాత అందులో రాణించడానికి అవసరమైన మెటీరియల్ సమకూర్చుకోవాలి. ప్రణాళిక బద్ధంగా చదవాలి. అనవసరంగా బయట తిరగడం, సెల్‌ఫోన్లకు బానిసలుగా మారటం, బాధ్యత లేకుండా ప్రవర్తించడం చేయరాదు. జాబ్ సాధించాలనే కసి ఉండాలి. ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ లేదు. అందుకు నేనే ఒక ఉదాహరణ. నమ్మకంతో చదివి..మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాను.

**విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించను :** సాంఘిక సంక్షేమ వసతిగృహాల వార్డెన్లు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు. గతంలో గుంటూరులో ఒక వార్డన్‌ను, కర్నూలు జిల్లాలో ముగ్గురు నలుగురు వార్డెన్లను సస్పెండ్ చేశాను. అనంతపురం జిల్లా పరిధిలో 54 సాంఘిక సంక్షేమ వసతిగృహాలు ఉన్నాయి. డీడీగా బాధ్యలు స్వీకరించిన తర్వాత కొన్నింటిని తనిఖీ చేశాను. కొన్ని లోటుపాట్లను గుర్తించి సరిదిద్దుకోవాలని సూచించాను. మరోసారి తనిఖీకి వెళ్లిన సమయంలో పరిస్థితిలో మార్పు రాకపోతే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాను.

**అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు :** ఏ ఉద్యోగి అయినా తమ విధులను అంకితభావంతోనే పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుంది. అలా నేను కర్నూల్ జిల్లాలో పనిచేసినప్పుడు తన సేవలను జిల్లా కలెక్టర్ గుర్తించి 2020 జనవరి 26న ఉత్తమ అవార్డు అందుకున్నాను. ఉత్తమ సేవలకు గుర్తింపుగా 2023 ఆగస్టు 15న మరొక సారి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నాను. దీంతో తన బాధ్యత మరింత పెరిగింది.

**విద్యార్థులు చక్కగా చదువుకోవాలి :** గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చి సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులు చక్కగా చదువుకోవాలి. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయరాదు. ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలి. పదో తరగతి పరీక్షల్లో అందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శిక్షణ, స్టడీ అవర్స్‌ద్వారా తర్ఫీదు ఇవ్వాలని వార్డెన్లకు తగిన సలహాలు, సూచనలు ఇస్తాం.

# ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

## "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 185 వినతులు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, డిసెంబర్ 2( ప్రభాతవార్త ) :**
జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ప్రతి ఒక్క వినతిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 185 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ విజయ్ సారధి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డిఆర్డిఏ పిడి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ధ వహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ ఏ సంక్షేమ పథకాలు అమలు చేయుచున్నాయో, మీ శాఖలలో వాటిని ఎలా అమలు చేస్తున్నారో నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అత్యధికంగా పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో భాగంగా అత్యధిక ఫిర్యాదుదారులు వినతులు అందజేస్తున్నారని, ఒకసారి వచ్చిన ఫిర్యాదు దారుడు మళ్ళీ రాకుండా చూడాలన్నారు. డ్వామా, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో ఎలాంటి అక్రమాలు జరిగినా సంబంధిత ఎంపీడీవోలను, సిడిపిఓలను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. అధికారులు పారదర్శంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో రైతు బజార్లు ఏర్పాటు చేయడానికి స్థల సేకరణ త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. డిసెంబర్ 7న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాల కోసం ఆయా సచివాలయాలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి పసల్ బీమా యోజన కరపత్రాలతో పాటు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్, ల్యాండ్ సర్వే ఏడీ విజయశాంతి భాయ్ , ఎల్ డిఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ ఏడీ చంద్రశేఖర్, మత్స్యశాఖ ఏడీ చంద్రశేఖర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మల్లికార్జునప్ప, డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి, ఐసిడిఎస్ అధికారి వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జేడీ శుభ దాస్, డిసిహెచ్ఓ తిప్పేంద్ర నాయక్, డీఈఓ క్రిష్టప్ప, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వత్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఎస్ ఈపీఆర్ మురళి మోహన్, క్రీడా సాధికార సంస్థ అధికారి ఉదయ భాస్కర్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఆర్ అండ్ బి ఎస్ఈ సంజీవయ్య, ఆర్టీసీ జిఎం రవిచంద్ర, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, ఏపీ మార్క్ ఫెడ్ అధికారి గీత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ చేతన్

## ఉనికి చాటుకోవడానికే విమర్శలు చేయడం రాజకీయ విజ్ఞత కాదు.

**- తలారి రంగయ్య విమర్శలకు ఘాటుగా స్పందించిన టిడిపి నాయకులు**



ప్రజా వేదికలో విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు నిత్యం అభివృద్ధి గురించి ఆలోచన చేస్తున్నారని, కేవలం 5 మాసాల పాలనలోనే గ్రామీణ ప్రాంతాలకు రూ.70 కోట్లతో సిమెంటు రోడ్లు నిర్మాణం జరుగుతోందని టిడిపి ప్రాజెక్టు నుండి కళ్యాణ్ దుర్గం నియోజకవర్గానికి 114 చెరువులకు నీరు నింపే ప్రయత్నంలో అనుక్షణం తాపత్రయం పడుతున్నార ని ఇప్పటికే ప్రభుత్వం పై ఒత్తిడి తేవడంతో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి బీటీపీ కొందుర్తి బ్రాంచ్ కెనాల్ పనులను పూర్తి చేస్తామని అసెంబ్లీలోనూ మేమకల్లు బహిరంగ సభలోను మాట ఇచ్చిన సందర్భాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తించలేదని టిడిపి నాయకులు ఎద్దేవా చేశారు. సోమవారం ప్రజా వేదికలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, మాజీ జడ్పిటిసి కొల్లాపూరప్ప, సెట్టూరు మండల కన్వీనర్ తిప్పే స్వామి, కుందుర్పి మండల కన్వీనర్ ధనుంజయ, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, రామరాజు తదితరులు మాట్లాడుతూ తలారి రంగయ్య ఎంపీగా ఈ నియోజకవర్గంలో కనీసం పర్యటించే సాహసం కూడా చేయలేకపోయారని, అలాంటి వ్యక్తి నేడు కళ్యాణదుర్గం లో సాగుతున్న అభివృద్ధిని కళ్ళుండి చూడలేని కబోదిలాగా,తమ నాయకుడి పై విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని మండిపడ్డారు.పేరూరు కంబదూరు రోడ్డు మంజూరైతే కమిషన్ల కోసం కక్కుర్తి పడి రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారన్నారు. అదే రోడ్డును ఎమ్మెల్యే సురేంద్రబాబు కాంట్రాక్టర్లు నష్టపోతామని చెప్పినా, అభివృద్ధిని మాత్రమే ఆలోచించి సాహసంగా భూమి పూజ చేసి పనులుప్రారంభించిన పట్టుదల గుర్తించాలన్నారు. కళ్యాణదుర్గం ప్రాంత రైతుల వరప్రసాదిని అయిన భైరవానితిప్ప,కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులను వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రకటనలకి పరిమితం చేసి ఐదేళ్ల కాలయాపన చేశారని దుయ్యబట్టారు. తమ నాయకుడు సురేంద్రబాబు గెలిచిన రోజు నుండే 114 చెరువులకు మీరు తీసుకువచ్చేందుకు ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి చేయడంతో పాటు రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేసేందుకు కంకణబద్ధుడై ముందుకు సాగుతున్న విషయాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుర్తించాలన్నారు. రానున్న రోజుల్లో 114 చెరువులకు సాగునీరు వచ్చిన సందర్భంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపే రోజు వస్తుందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఇప్పటికే నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ను నిర్వహించి మండలాలను అందుకున్నారన్నారు. మరో అడుగు ముందుకు వేసి ఈనెల 13 14 తేదీలలో మెగా జాబ్ మేళా నిర్వహించి 20వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న విషయాన్ని గమనించాలన్నారు. గ్రామగ్రామాన రహదారులనిర్మాణం సాగుతోందన్నారు.గతంలో ఇక్కడ పనిచేసిన మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ప్రజాభివృద్ధిని సంక్షేమాన్ని విస్మరించి నూతిమడుగు వద్ద 150 ఎకరాలు తన ఖాతలో వేసుకుని, ఇక్కడి ఇసుక దోచుకున్న విషయం ప్రజలందరికీ తెలిసిందే నన్నారు. అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి కట్టుబడిన తమ నాయకుడు సురేంద్రబాబును విమర్శించే నైతిక హక్కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి లేదని, ఎన్నికల్లో ప్రజలేవారికి బుద్ధి చెప్పినా ఇంకా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పైప్ లైన్ లీకేజీతో వృధా అవుతున్న నీరు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 02 ప్రభాతవార్త:**



ప్రధాన రహదారిపై నిలువ ఉన్న నీరు

పట్టణంలోని మున్సిపాలిటి పరధి లోని అక్కమాంబ కొండ క్రాస్ జాతీయ రహదారి మధ్యలో పైప్ లైన్ లీకేజ్ కావడంతో వృధాగా నీరు విక్తన్నాయి. వెళ్ళిన నీరు రహదారి మధ్యలో నిల్వ ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారి గుండా కొన్ని వందల సంఖ్యలో రవానా జరగడంతో ద్విచక్ర వాహనా చోదకులు ఇబ్బందులు పడుతున్నారని వాహనాదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. రెండ మాసాలుగా నీరు వృధాగా పోయినప్పటికీ మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్టు పోతున్నారని వాహనాదారులు వాపోతున్నారు. నీరు నిల్వ ఎక్కువ ఉండడంతో రహదారి పాచు పట్టి ద్విచక్ర వాహనాలు కింద పడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయని వాహనాదారులు చెబుతున్నరు. పట్టణంలో కొన్ని కాలనీలలో నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ మున్సిపాలిటీ అధికారులు మాత్రం పైప్ లీకేజీ మరమ్మత్తులు చేపట్టాక పోవడంపై ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకపైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి పైప్ లైన్ మరమ్మత్తు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రికార్డ్సు సృష్టించిన నూతిమడుగు హై స్కూల్ విద్యార్థులు

**కంబదూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు

ఏపి ప్రభుత్వం నిర్వహించిన పాఠశాల క్రీడా పోటీల్లో అండర్-14, 17, 19 విభాగాల్లో కంబదూరు మండల నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏకంగా 43 మంది రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికై రికార్డు సృష్టించారు. కోకో, వాలీబాల్, సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్, బ్యాట్మింటన్, ఆర్చరీ, హ్యాండ్‌బాల్, వెయిట్‌లిఫ్ట్ వంటి క్రీడా పోటీల్లోప్రతిభ కనబర్చినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ఓబులేసు తెలిపారు. ఈ సందర్భంగే క్రీడా పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది అభినందించారు. రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో సత్తాచాటాలని ఆకాంక్షించారు.

## పాము కాటుతో వివాహిత మృతి

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 2 ప్రభాతవార్త**



మృతి చెందిన మహిళా దృశ్యం

మండలంలోని తిప్పయ్య దొడ్డి గ్రామానికి చెందిన గొల్ల బేబీ వయస్సు 26 సంవత్సరాలు భర్త గొల్ల మల్లికార్జున అను ఆమె ఆదివారం సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో తన ఇంటి ముందర ఉన్న మొక్కజొన్న పొట్టును పొయ్యిలో వేయడానికి తీస్తూ ఉండగా సదరు మొక్కజొన్న పొట్టు నందు ఉన్న పాము ఆమె ఎడమ చేతి చిటికెన వేలుకు కాటు వేయడం వలన ఆమెను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 6:30 గంటల సమయంలో మృతి చెందినట్టు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు.

## పేదల ముసుగులో అక్రమాలు ప్రభుత్వ జాగాలో కబ్జాలు



తహసిల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

**హిందూపురం డిసెంబర్ 2 ప్రభాతవార్త**

ఎక్కడ ప్రభుత్వ స్థలం ఖాళీగా ఉంటే అక్కడ పేదల ముసుగులో గుడిసెలు వేయించడం.. కొంతకాలానికి గుట్టుచప్పుడు కాకుండా వాటిని అమ్మి సొమ్ము చేసుకోవడం ఆ రాజకీయ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో పట్టణంలోని పలుచోట్ల ఇదే తరహా ఉదంతాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మునిసిపాలిటీ పరిధిలోని ఏవన్ స్టీల్ ఫ్యాక్టరీ సమీపంలో కొద్దిరోజులు కింద టఅమాయకులైన కొందరిని మభ్యపెట్టి వారి నుంచి డబ్బులు వసూలుచేసి కొంతభాగం టెంట్లు వేయించడం, మరికొంత జాగాలో తామే టెంట్లు వేసుకోవడం జరిగిందని తెలుసుకున్న జిల్లా రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలంలో అక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకున్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారికి కూడా ఇక్కడ ఇంటి స్థలాలు ఇస్తామని భారీగా డబ్బులు వసూలు చేశారని గుర్తించిన ఇంటలిజెన్స్ ఆశాఖ ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చినట్టు తెలిసింది. జిల్లాఎస్పీ రత్న హిందూపురం పర్యటనకు వచ్చినప్పుడు ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వ జాగాలను ఎవరైనా కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని వాటిని సంరక్షించుకుంటామని ఖరాకండిగా స్పష్టంచేశారు. కొద్దిరోజుల తర్వాత ఆస్థలంలో కొందరు టెంట్లువేయడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇదిలాఉండగా రెండు దశాబ్దాలుగా హిందూపురంలో జర్నలిస్టులు ఇంటిపట్టాలకోసం ఎన్నోపోరాటాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. అయితే రాష్ట్రంలో ఎన్డీఏప్రభుత్వం ఏర్పాటైననేపథ్యంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా దృష్టి సారించి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. ఏ వన్ స్టీల్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న ప్రభుత్వ జాగాలో కొంత భాగాన్ని జర్నలిస్టులకు ఇవ్వాలని నిర్ణయించగా దానిని కూడా అడ్డుకునేందుకు ఆ రాజకీయ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. మీడియా మద్దతు, ప్రోతాహంతో నాయకులుగా ఎదిగిన వారే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు దక్కకుండా చేయాలన్న దుర్బుద్ధి ప్రదర్శించడం శోచనీయం. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జర్నలిస్టులు స్థానిక రెవెన్యూ కార్యాలయం వెళ్లి తాసిల్దార్ వెంకటేశులకు వినతిపత్రం అందజేశారు. వీలైనంత తొందరగా ఇంటి పట్టాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ కంప్యూటర్ లిటరిసి దినోత్సవం

**రాయదుర్గం రూరల్, డిసెంబర్ 02 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కంప్యూటర్ సైన్స్ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ కంప్యూటర్ లిటరిసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.రఘురామమూర్తి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రస్తుతం కంప్యూటర్ పరిజ్ఞానం లేనిదే అభివృద్ధి లేదన్నది సత్యమని అన్నారు. ప్రతి వ్యవస్థలోనూ అన్ని కార్యకలాపాలు వేగంగా జరగాలి అంటే కంప్యూటర్ లిటరిసి చాలా అవసరము అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసులు మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకురాలు ఫరీసా ఫిర్దోస్ మాట్లాడుతూ కంప్యూటర్ విజ్ఞానము అద్భుతాలు సృష్టించగలదన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించాలని, కాపీ పేస్ట్ నాలెడ్జ్ పనికిరాదని అదే సందర్భంలో కంప్యూటర్ జ్ఞానంతో పాటు ఇతర జ్ఞానం కూడా చాలా అవసరమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి సి.టి.ఓ జక్కల కిరణ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు అమీర్ హుస్సే ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.నారాయణ అధ్యాపకులు దేవదాస్, పాండురంగ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలి

**బ్రహ్మ సముద్రం.డిసెంబర్ 2. ప్రభాతవార్త**



ర్యాలి ప్రారంభించిన తహసీల్దార్ సుమతి

మండల కేంద్రం నందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు జిల్లా ఆసుపత్రి ఐసిటిసి (బ్రహ్మ సముద్రం) మరియు రిడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీ కార్యక్రమంలో బ్రహ్మ సముద్రం తహసీల్దార్ సుమతి. వైద్యాధికారి,డాక్టర్ రాజేష్ కుమార్‌పాల్గొని జండాఊపి ప్రోగ్రాంని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ర్యాలీగా గవర్నమెంట్ ఆసుపత్రి నుండి యన్ టీ అర్ సర్కిల్ వరకు సాగి మానవహారం చేసి హెచ్ఐవి గురించిన ప్రతిజ్ఞ తో ముగించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నంద కిషోర్.యంఈఓ కృష్ణానాయక్.హెల్త్ సూపర్ వైజర్ రామలక్ష్మి.ఐసీఐడిఎస్ సూపర్ వైజర్లు రామంజిమ్మ. ఖాశింబి.రిడ్స్ ప్రాజెక్టు మేనేజర్ మహేష్,సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ పవన్ కుమార్, పార్మాసిస్ట్‌మహేష్,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సాగునీటి సమావేశం కోసంరైతులు ఎదురు చూపు

**బ్రహ్మసముద్రం డిసెంబర్.2. ప్రభాతవార్త**

భైరవాని తిప్ప ప్రాజెక్టునందు గతం లోకురిసిన బారివర్షా లకు పూర్తి స్థాయి లో నీరు చేరడం జరిగింది.ప్రతి సారి నీరు చేరి నప్పుడు డిసెంబర్లో కుడి ఎడమ కాలువలకు నేరువదిలే వారు ప్రస్తుతం ఇంతవరకు ప్రజాప్రతినిధులు రైతులు కలసి సమావేశం ఏర్పాటు చేసి బి.టి.పి నీటిని వద లే తేదీ నినిర్ణయించలేదని రైతులు ఎదురు చూస్తున్నారు కావున ప్రజా ప్రతినిధులు సమా వేశం ఏర్పాటు చేసి డిసెంబర్ 15 తేదీ నీరు కాలువలకు వది లేలా చర్యలు తీసుకోవాలని రైతులు ఎదురు చూస్తున్నారు.

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రికి వినతిపత్రం

**బెలుగుప్ప, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

మండల పరిధిలో కోనాపురంపంప్ హౌస్ వద్ద ఉన్నరాష్ట్ర ఆర ఇథక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి మండల విద్యాకార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగస్తులు, కస్తూర్బాలో పని చేస్తునర్న ఉపాధ్యాయురాలు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఆ వినతిపత్రంలో.. గత ప్రభుత్వంలో మాకు ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామని చెప్పి ఇంత వరకు చేయలేదని,హెచ్‌ఆర్‌పాలసీ సైతం లేదని, మీరు ఈ ఎన్నికల్లో వచ్చిన వెంటనే మా ఉద్యోగాలను పర్మినెంట్ చేసి, హెచ్‌ఆర్ పాలసీ ఇస్తామని మాట ఇచ్చారు. కావున మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, శంకర్, ఎరిస్వామి, నరసింహులు, కృష్ణవేని, నాగరత్నాభాయి, సంధ్య, కవిత, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

**హిందూపురం టౌన్ డిసెంబరు 02 ప్రభాతవార్త**

మడకశిర మండలం ఆమిదాలగొంది ఉన్నత పాఠశాలలో ఇటీవల 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని మేనమామ పాఠశాల విరామ సమయంలో వచ్చి తీసుకెళ్లి దారుణం హత్య చేసిన సంఘటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాబేజ్ ను బాధ్యున్ని చేస్తూ ప్రభుత్వం సస్పెండ్ చేయడం తగదని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి అంజన మూర్తి ఖండించారు ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు పాఠశాలలలో ఉపాధ్యాయులు వివిధ పనులతో తీవ్రంగా ఒత్తిడి ఎదుర్కొంటున్నారని ఇలాంటి సమయంలో ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం సరైన చర్య కాదంటూ ఖండించారు ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదానానికి విరాళం

**హిందూపురం టౌన్ డిసెంబర్ 02 ప్రభాతవార్త**



పూజల్లో పాల్గొన్న రమానందన్

పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే నిత్య అన్నదాన కార్యక్రమానికి సోమవారం లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ 75 వేల రూపాయలను విరాళంగా అన్నదాన కమిటీ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రమానందన్ ను కమిటీ సభ్యులు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆలయంలో జరిగిన పూజల్లో రమానందన్ పాల్గొని అయ్యప్ప మాలధారణ భక్తులకు బిక్ష వడ్డించారు



బిక్ష వడ్డిస్తున్న ఆలయ చైర్మన్

## జగన్‌తో పాటు ముఖ్యనాయకులను కలిసిన దుర్గం నాయకులు

**డి.హీరేహాళ్, డిసెంబర్ 02 ప్రభాతవార్త:**



మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడుతున్న నాయకులు

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తోపాటు వైసిపి పార్టీ ప్రధాన కార్యదర్శిలు సజ్జల రామకృష్ణరెడ్డి, రాజ్య సభ సభ్యుడు విజయ సాయిరెడ్డి, లక్ష్మీపార్వతి, లెల్ల అప్పిరెడ్డిని రాయదుర్గం నియోజకవర్గం నాయకులు వన్నూరుస్వామి, రాళ్ల తిమ్మారెడ్డి, బోర్‌వెల్ నాగిరెడ్డి, కల్యం సురేష్, జాజనకల్లు సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కల్యం నాగరాజు, సర్పంచ్ మల్లికార్జున తదితరులు మర్యాద పూర్వకంగా కలిసినట్లు సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్య నాయుకులతో చర్చిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రాయదుర్గంలో అత్యంత ఘోర పరాజయానికి కారణాలతో పాటు రాయదుర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టి ఎంతో మందిని జైల్లో పెట్టడం జరిగిందని, చివరకు గిరిజన మహిళలను కూడా చంటి పిల్లలకు పాలిచ్చే బాలింతకలను కూడా జైలు పాలు చేసినట్లు వారి దృష్టికి తీసుకువచ్చామన్నారు. అయినా కూడా కార్యకర్తలను కాపాడుకోవడానికి ఎవరు దిక్కులేని పరిస్థితి కనపడుతుందని, ఇలాంటి తరుణంలలో పార్టీ మనుగడ సాగించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేశారన్నారు. ఇందుకు స్పందించిన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అంతా తమ దృష్టిలో ఉందని సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని, మీరు ధైర్యంగా ఉండాలని కార్యకర్తలకు కూడా ధైర్యంగా ఉండాలని చెప్పాలని తెలియజేసినట్లు వారు పేర్కొన్నారు.

## పంటల నమోదు ప్రారంభం

**లేపాక్షి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

2024-25 రబీ సీజన్‌లో సాగుచేసిన వివిధ పంటలకు సంబంధించి పంటల బీమా ప్రక్రియ ప్రారంభమైనట్లు మండల వ్యవసాయాధికారి శ్రీలత తెలిపారు. బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులు బ్యాంకుల ద్వారా ప్రీమియంనచెల్లించాల్సి వుంటుందన్నారు. బ్యాంకుల్లో రుణాలను తీసుకుని రైతులు సర్వీస్ సెంబర్ల ద్వారా ప్రీమియం చెల్లించాల్సి వుంటుందన్నారు. ప్రీమియం నేరుగా చెల్లించే రైతులు ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకం, పంట ధృవీకరణ పత్రం ఆధార్ అనుసంధానమైన సెల్‌ఫోన్ నెంబర్ తీసుకెళితే తపాలా కార్యాలయాల్లో, మీసేవా కేంద్రాల్లో నేరుగా ప్రీమియంను చెల్లించవచ్చున్నారు. లేనిపక్షంలో రైతులు నేరుగా ఎన్‌పిసిఐ పోర్టల్ ద్వారా చెల్లించవచ్చున్నారు. టమోటా, వేరుశనగ పంటలకు సంబంధించి ప్రీమియంను డిసెంబర్ 15లోపు, డిసెంబర్ 31లోపు వరి పంటకు సంబంధించి ప్రీమియం చెల్లించాలన్నారు. వరి పంటకు ఎకరాకు 630 రూపాయలు, వేరుశనగకు 480 రూపాయలు, టమోటా పంటకు 1600 రూపాయలు చెల్లించాలని మండల వ్యవసాయాధికారి శ్రీలత తెలిపారు. సత్యసాయి జిల్లాలో అకాల వర్షాలు, వడగండ్లవానలు తుఫానులు వస్తుంటాయని రబీ సీజన్‌లో పంటలు వేసిన ప్రతి రైతు పంటల బీమా ప్రీమియంను చెల్లించాలని ఏఒ శ్రీలత తెలిపారు.

## ఐకెపి యానిమేటర్లను విధుల్లోకి తీసుకోవాలి

**- గోరంట్ల ఎంపిడిఒ కార్యాలయం వద్ద సిఐటియు నిరసనలు**

**గోరంట్ల, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



ఆందోళన చేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో టిడిపి ఆధ్వర్యంలో నూతన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత 15 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఐకెపి యూనిమేటర్లను రాష్ట్ర వ్యాప్తంగా తొలగించడం జరిగిందని ఇది చాలా అన్యాయమని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంలో హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందని గౌరవ హైకోర్టు పిడికి ఆర్డర్ ఇవ్వడం జరిగిందని గతంలో ఎవరైతే ఐకెపి యానిమేటర్లుగా పనిచేస్తున్నారు వారి పనులకు ఆటంకం కలిగించకూడదని ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఈ ఆర్డర్‌ను గోరంట్ల మండల ఏపిఎంకి యానిమేటర్లు ఇవ్వాలని వెళ్లగా అక్కడ ఏపిఎం పుట్టపర్తిలో ట్రైనింగ్‌లో వున్నారని చెప్పడం జరిగింది. కార్యాలయంలో ఎవరూ లేని దానికి నిరసనగా కార్యాలయం ఎదుట మోకాళ్ల మీద కూర్చుని నిరసన తెలిపారు. మండల ఏపిఎంను ఫోన్‌లో సంప్రదింపగా రేపు వచ్చి తీసుకుంటానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ, భవన కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ కొండా వెంకటేష్, ఐకెపి యానిమేటర్లు పాల్గొన్నారు.

## శ్రీషిరిడిసాయి దేవస్థానం నూతన కమిటీ ఏర్పాటు

**గుత్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

గుత్తి మండలంలోని శ్రీషిరిడిసాయి దేవస్థానం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పాటైంది. అధ్యక్ష, కార్యదర్శులుగా జెకె రాము, కోనా ప్రదీప్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణరెడ్డి, కోశాధికారిగా నారాయణస్వామి, రూపేష్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా నరేంద్రరెడ్డి, శ్రీనివాసులు ఎంపికయ్యారు. అదేవిధంగా కళ్యాణమండపం అధ్యక్షునిగా తిమ్మారెడ్డి, కార్యదర్శిగా గురు. విశ్వనాథఆచారి, ధుని కమిటీ సభ్యులుగా అచ్యుతకిరణ్, ప్రకాష్, వినోద్, పల్లకి కమిటీ సభ్యులుగా రవి, శీన, సోము, మురళిలు ఎంపికయ్యారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలువ

**కనేకల్లు, డిసెంబర్ 02 ప్రభాతవార్త:**



వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలువ.

కనేకల్లు మండల పరిధిలోని బెనకల్ గ్రామం నందు సోమవారం జల జీవన వాటర్ ప్లాంట్‌ను రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన నీరు సేవించాలని అన్నారు రాష్ట్రంలో ఎటు చూసినా ఏ గ్రామాల్లో చూసినా ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వం లో గుంతల మయమైన రోడ్లను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలోనూ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ ఇన్చార్జ్ మంజునాథ గౌడ, కన్వీనర్ లాలేప్ప, గోపులాపురం బసవరాజు, ఆది సుదర్శన్, ఆనందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ కోసం పనులు అడ్డగింత

**డి.హీరేహాళ్, డిసెంబర్ 02 ప్రభాతవార్త:**



జాతీయ రహదారి పనులను అడ్డుకున్న స్థానికులు.

బళ్లారి నుండి బెంగళూరు వెళ్లే జాతీయ రహదారి పై పై ఓవర్ నిర్మాణంలో భాగంగా వాహనాల అండర్‌పాస్ వెడెల్పు, ఎత్తు పెంచేదాకా జాతీయ రహదారి పనులు చేపట్టరాదని స్థానికులు అడ్డగించారు. సోమవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో జాతీయ రహదారి పనులు చేపట్టేందుకు ఎన్‌హెచ్ఎ సైట్ ఇంజనీర్ సిబ్బందితో రాగా అండర్ పాస్ సమస్యను పరిష్కరించే దాకా రహదారి నిర్మాణ పనులు చేయనివ్వబోమని స్థానిక యువకులు హైవే పనులను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో వారు నిదాలు చేస్తూ జాతీయ రహదారుల అథారిటి అధికారులు వచ్చి ప్రజాభిప్రాయం మేరకు పై ఓవర్ నిర్మాణం కింద వెళ్లే వాహనాలకు సౌకర్యంగా నిర్మిస్తామని హామీ ఇచ్చేవరకు నిర్మాణ పనులు జరగనివ్వమని సైట్ ఇంజనీర్ కు తెగేసి చెప్పారు. ఈ రహదారి కింద భాగంలో వాహనాలు గ్రామంలోకి వెళ్లకపోతే వ్యాపార లావాదేవీలకు అంతరాయం ఏర్పడుతుందని, అదే సమయంలో ప్రజల ప్రయాణానికి అసౌకర్యం కలుగుతుందని, ఇతర గ్రామాలకు వెళ్లేందుకు ప్రయాణికులతో పాటు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటారని స్థానికులు ఈ సందర్భంగా వాపోయారు. ఈ జాతీయ రహదారి నుండి డి.హీరేహాళ్ గ్రామం మీదుగా సరిహద్దున ఉన్న కర్ణాటక ప్రాంతంలోని 20గ్రామాల ప్రజలకు ప్రయాణ అంతరాయం ఏర్పడుతుందని దీంతో అన్ని రంగాలకు సంబంధించిన వ్యవహారాలు, కుంటు పడతాయని స్థానికులు తెలిపారు. ఎన్‌హెచ్ఎ అధికారులు సమస్యను పరిష్కరించకపోతే కర్ణాటక ప్రజలతో కలిసి విడతలవారిగా ధర్నా చేసేందుకు కూడా వెనుకాడబొమ్మని పనులు జరగకుండా అడ్డుకుంటామని వారు ఎన్‌హెచ్ఎ సైట్ ఇంజనీర్ తెలిపారు. సమాచారం అందుకున్న డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పనులు అడ్డుకోరాదంటూ నచ్చ చెప్పినప్పటికి స్థానికులు ససేమీరా అన్నారు. సమస్య పరిష్కారంకు ఎన్‌హెచ్ అధికారులతో హామీ ఇప్పించి అండర్ పాస్ పనులు సౌకర్యంగా జరిగేలా వారికి సూచించాలని స్థానికులు ఎస్సైకు తెలిపారు.

## నిర్మాణాలను తనిఖీ చేసిన పురావస్తుశాఖ అధికారి

**గుత్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



పురావస్తుశాఖ అధికారికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

గుత్తి కోట ప్రాంగణంలో పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న నిర్మాణం పనులను సోమవారం పురావస్తుశాఖ సీనియర్ కన్జర్వేటివ్ రాజాయోగేష్ పరిశీలించారు. ఆయనకు గుత్తికోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్‌చౌదరి ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆయన ప్రాచీన రామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో జిలాన్, శివకుమార్, బాబు, అర్చకులు సురేష్‌స్వామి, సిబ్బంది షారోన్ అమీత్, ఆంజనేయులు, నరసింహ, పర్వీన్‌బేగం, తదితరులు పాల్గొన్నారు.

## బాబు బాదుడుతో ప్రజలు బెంబేలు

**-పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వైసిపి నిరసన**

**గుంతకల్లు, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



ట్రాన్స్‌కో ఏడికి వినతిపత్రం అందచేస్తున్న వైసిపి నాయకులు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెంచిన విద్యుత్ చార్జీల బాదుడుతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని వైసిపి నాయకులు మండిపడ్డారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ సోమవారం ఆలూరురోడ్డులోని విద్యుత్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో విద్యుత్‌చార్జీలు పెంచమని చెప్పిన చంద్రబాబు మాటతప్పారన్నారు. సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను మోసం చేశారన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో రాష్ట్ర ప్రజలపై 15 వేల కోట్ల భారం పడిందన్నారు. అసలే పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం ఎంత వరకు సమంజసమన్నారు. నమ్మించి మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యన్నారు. గతంలో వచ్చే విద్యుత్ బిల్లుల కన్నా ప్రస్తుతం పెరిగిన విద్యుత్ బిల్లులతో ప్రజలు తీవ్ర అసహానానికి గురవుతున్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తిరగబడే రోజులు దగ్గరలోనే వున్నాయని వారు పేర్కొన్నారు. అనంతరం వారు ట్రాన్స్‌కో ఏడికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, వైస్‌చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, జిలానఅధ్యక్షులు చినబాబు, మాజీ మున్సిపల్‌చైర్మన్ జింకల రామాంజినేయులు, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ భీమలింగప్ప, పట్టణాధ్యక్షులు సుంకప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి జోనల్ జూడో పోటీల్లో మామిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ

**కనగానపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త**



విద్యార్థులతో హెచ్ఎం, పిడి శివారెడ్డి.

మండలంలోని మామిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు నిన్నటి దినం సోమవారం ఆర్డిటి జోనల్ జూడో పోటీలందు 12 మంది విద్యార్థులు పాల్గొనగా 11 మందికి సిల్వర్ ఒక విద్యార్థికి గోల్డ్ మెడల్ సాధించినట్లు హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శివారెడ్డి తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థిని, విద్యార్థులను పిడి శివారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

03ATP02_03ATP02.qxd 02-12-2024 PM 10:49 Page 1



## మాజీ సైనికుల సంక్షేమంకోసం సాయుధ దళాల పతాక నిధికి ఉదారంగా విరాళాలను ఇవ్వండి
### - అనంతపురం జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ - పోస్టర్లను, కార్‌ఫ్లాగ్స్, స్టిక్కర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

అనంతపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

.ప్రతి సంవత్సరం డిసెంబర్ ఈ నెల 7న జరుపుకునే సాయుధ దళాల పతాక దినోత్సవంను విజయవంతం చేయాలని అలాగే మన దేశ రక్షణలో ప్రాణత్యాగంచేసిన సైనికుల కుటుంబాలకు, దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో అహర్నిశలు విధులను నిర్వర్తిస్తున్న సైనికులకు, మాజీ సైనికుల సంక్షేమానికోసం సాయుధ దళాల పతాక నిధికి అన్ని వర్గాల ప్రజలు ఉదారంగా, విరివిగా విరాళాలు అందించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని, మాజీ సైనికులకు మన పౌర సమాజం అండగా ఉండాలని,చేయూత నివ్వాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో జిల్లాసైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాయుధ దళాల పతాకోత్సవంను పురస్కరిం చుకొని రూపొందించిన స్టిక్కర్లు, కార్ ఫ్లాగ్స్, పోస్టర్స్, కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ ఆవిష్కరించారు.

జాయింట్‌కలెక్టర్ శివనారాయణ శర్మ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్‌ఓ మాలోల, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప,పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రాధాన్యత,సైనిక సంక్షేమ నిధికి విరాళాల సేకరణ అంశాలపై జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జిల్లా అధికారులకు వివరించి కరపత్రాలను అందించి, విరాళాల సేకరణకు జిల్లా అధికారుల సహకారాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజలు సాయుధ దళాలలో పనిచేస్తున్న సైనికులకు సంఘీభావాన్ని ప్రకటించి మాజీ సైనికుల పునరావాస కార్యక్రమంలో అమరులైన వీర జవాన్లకు, వితంతువులకు వారి కుటుంబ సభ్యులకు ఆదుకునే క్రమంలో ఉదారంగా ప్రజలు విరాళాలు అందించవలసిందిగా కోరారు. ఎంతో ధైర్యముతో మాతృ భూమికై తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు భారతదేశ ప్రజలందరూ నివాళులు అర్పించే దినం సాయుధ దళాల దినోత్సవం అని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా దేశంలో ఆయా ప్రాంతాలలో ప్రకృతి వైపరీత్యా సంభవించే వరదలు, భూకంపాలు,తుఫానులు వాటిల్లినప్పుడు మరణానికి సైతం వెనకాడకుండా సైనిక దళాలు చేపట్టిన సహాయ కార్యక్రమాలు దేశ ప్రజల మన్ననలను, అభిమానాన్ని చూరగొంటున్నామని కలెక్టర్ తెలిపారు. విరాళాలను జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఎస్‌బిఐ ఖాతా నెంబర్ 62076956433 ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్ 0021438 ద్వారాకూడా అందించవచ్చునని కలెక్టర్ తెలిపారు.

## ఒక మంచి మైనార్టీ నాయకుడిని కోల్పోయం
### - అన్ని విధాలా అండగా ఉంటాం - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 2 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక మంచి వైసీపీ నాయకుడిని కోల్పోయిందని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విచారం వ్యక్తం చేశారు. నగరానికి చెందిన వైసీపీ మైనార్టీ నాయకుడు కువైట్ ఖాదర్ సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి రుద్రం పేటలోనివారి నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ పరంగా అన్ని విధాలా అండగాఉంటామని వారి కుటుంబీకులకు భరోసా ఇచ్చారు. వైసీపీ పార్టీ కోసం కువైట్ ఖాదర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. అదే విధంగా మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా సైతం కువైట్ ఖాదర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తనతో ఎంతో సన్నిహితంగా మెలిగేవారని గుర్తు చేసుకున్నారు. నగర మేయర్‌మహ్మద్ వసీం మైనార్టీ నేతలు సైఫుల్లా బేగ్, రిజ్వాన్, చింత సోమశేఖర్‌రెడ్డి, ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, రాధకృష్ణ, ఖాజా, రకుల్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.


ఖాదర్ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న అనంత

## డియస్సీ (యస్‌జిటి అండ్ స్కూల్ అసిస్టెంట్) పరీక్షలకు ఉచిత శిక్షణ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు బిసి స్టడీ సర్కిల్, అనంతపురంలో డియస్సీ(యస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్) పరీక్షల కొరకు ఉచిత శిక్షణ జరుగుతుందని, మిగిలిన సీట్లు భర్తీ చేయుట కొరకు టెట్ (టీచర్ ఏలిజిబులిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన వారికి అనంతపురం జిల్లాకు చెందిన బిసి, యస్సీ, ఎస్టీ, ఇడబ్ల్యూఎస్ కింద ఇబిసి అభ్యర్థుల కోటా నుంచి డియస్సీ (యస్‌జిటి అండ్ స్కూల్ అసిస్టెంట్ (సోషియల్) సరీక్షల ఉచిత శిక్షణకు మరలా దరఖాస్తులు స్వీకరించబడును. స్పాట్‌లో అడ్మిషన్ చేసుకొని తరగతులకు హాజరు కావచ్చునని తెలియజేశ్వారు. శిక్షణా కాలంలో 75 శాతం హాజరు ఉన్న వారికి స్టైఫండ్, స్టడీ మెటీరియల్ అందజేయబడుతుందని బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు (ఐ/సి) ఒక ప్రకటన ద్వారా తెలిపారు. డియస్‌సి (యస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్) టెట్ (టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు టెట్ మార్కుల జాబితా, టిసి, డిగ్రీ మార్కులిస్టులు,కుల ధృవీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం (తల్లిదండ్రుల వార్షిక ఆధాయము రూ.లక్షలోపు మాత్రమే), ఆధార్, బ్యాంక్ పాస్‌బుక్, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరిచి ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ సర్కిల్, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం దగ్గర, పెన్నార్ భవన్ పక్కన, అనంతపురం కార్యాలయంలో మీ దరఖాస్తులు అందజేయాలెనని తెలిపారు.మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయంలో గాని, ఫోన్ నెంబర్లు 779904377లో సంప్రదించగలరని అనంతపురం బిసి స్టడీ సర్కిల్ పంచాలకులు ఖుస్బూ కొఠారి తెలియజేశారు.

## విద్యుత్ కళాభారతిలో అవినీతిని ఎండగడతాం
### - ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

విద్యుత్ కళాభారతిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎండగడుతామని ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం పేర్కొన్నారు. సోమవారం ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురం విద్యుత్ ఉద్యోగుల కో ఆపరేటివ్ సొసైటీ విషయంలో గతంలో ఓ దినపత్రికలో కథనాలు ప్రచురితమైనా జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, విద్యుత్ ఉద్యోగుల సొసైటీలో కోట్ల రూపాయలలో అవినీతి జరిగిందని విద్యుత్ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే కోఆపరేటివ్ సొసైటీ వారు ఓపెన్ టెండర్ విషయంలో కూడా కుమ్మక్కై నిధులను పక్కదారి మళ్లించే విధంగా చేస్తున్నారన్నారు. విద్యుత్ కళాభారతిలో ఓపెన్ టెండర్‌లు ఇసేత దాని కి సంబంధించిన ఓపెన్ టెండర్ తీసుకునే వ్యక్తులతో దాదాపు 70 నుంచి 80 లక్షలు డిపాజిట్ చేయిస్తారు. విద్యుత్ కళాభారతి లో జరిగే ప్రతి కార్యక్రమానికి కూడా లక్షల కు 20 శాతం డబ్బులు చెల్లించాల్సి ఉం టుందన్నారు. అయితే ఈ ఆదాయం అం తా ఎక్కడికి వెళ్లినట్లు, ఎవరి జేబులో నిం డుతున్నాయో ప్రతి ఒక్కరికి తెలి యాలని ప్రశ్నించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే ఎంక్వైరీ చేయించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.


మాట్లాడుతున్న ఇబ్రహీం

## భగీరథ ప్రయత్నం విజయవంతం - ఐఆర్‌ఎస్ అధికారి డా.జెల్ది విద్యాధర్

అనంతపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ నవలాకారులు,సీనియర్ సినీపాత్రికేయులు భగీరథ రాసిన శ్రీకృష్ణదేవరాయల ప్రేమకథ నాగలాదేవి నవలతో గొప్ప విజయవం సాధించారని తెలంగాణ రాష్ట్ర జియస్‌టి కమిషన్, ప్రముఖకవి డా.జెల్ది విద్యాధర్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం ధర్మవరం లో ఏర్పాటు చేసిన ధర్మవరం కవితోత్సవం-నాగలాదేవి నవల పరిచయ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సందేశమిచ్చారు. నాగలాదేవి ఒక వేశ్య కూతురని తెలిసినా కృష్ణదేవరాయలు ప్రేమించి పెళ్లి చేసుకున్న గొప్ప చారిత్ర కాంవాన్ని భగీరథ అద్భుత నవలగాశిల్పికరించడం తెలుగు సాహిత్యానికే మకుటాయమానమన్నారు.

ఇంతవరకు ఇలాంటి క్లాసిక్ నవల ను చూడలే దన్నారు. ఎన్నో ఏళ్లు తీవ్రంగా శ్రమించి భగీరథ నాగలాదేవి నవల ను రాశా రని ఆంధ్రప్రభ ఎడిటర్ వైయస్ఆర్ శర్మపేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎవరికీ తెలియనిసాహిత్య అంశాలెన్నో ఈ నవలలో రచయిత దృశ్యమానం చేయడం అభినందనీయమని డా.బిక్కికృష్ణ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ దేవన్న, డాక్టర్ యశోదాదేవి, జాబిలి చాంద్‌బాషా, తరిమెల అమర్ నాథ్‌రెడ్డి తదితరులు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా రచ యిత భగీరథను, నూరు మందికవు ల ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. నాగలాదేవి నవలను ఎందుకు రాయాల్సి వచ్చిందో, చారిత్రక పరిశోధనను గురించిరచయిత భగీరథ కూలం కుశంగా వివరించారు. నాగలాదేవి అనంతపురం రైతులను చూసి చలించిసహాయం చేసిన విషయాన్ని అనంత రాముడు గుర్తు చేశారు. ఈ కవితోత్సవంలో వందమంది కవులు తమ కవితలు వినిపించారు.



నాగలాదేవి నవల పరిచయ సభలో కవులు

## వైకల్యాన్ని జయించి ప్రజాసేవకే జీవితం అంకితం.
### - వికలాంగుల హక్కుల సాధన కొరకు అలుపెరుగని పోరాటం - అన్నదాతలు సామాన్య ప్రజల కష్టాలపై ఎన్నో పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు - నిరుత్సాహం చెందకుండా ముందుకు సాగుతున్న వికలాంగుడు పెద్దన్న - ఎన్నో అవార్డులు పెద్దన్న సొంతం


రాష్ట్రస్థాయి అవార్డులు, జిల్లా స్థాయి ప్రశంసా పత్రాలను అందుకున్న దృశ్యం


వికలాంగులపై దాడికి నిరసనగా దీక్ష చేసిన దృశ్యం


వికలాంగుల హక్కుల కోసం, ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల సమస్యలపై కలెక్టరేట్ ధర్నాలో పాల్గొన్న దృశ్యం


ఎంప్లాయిస్ యూనియన్ వారు ప్రజా సంఘాల వారు ప్రజలు పెద్దన్నను సన్మానిస్తున్న దృశ్యం

కూడేరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త

సమాజంలో చిన్న చూపు వివక్షతకు గురవుతున్న వికలాంగుల హక్కుల సాధనే శ్వాసగా పెద్దన్న ప్రస్తానం సకలాంగులకు సైతం స్పూర్తిదాయకం. వైకల్యాన్ని జయించి ప్రజా సేవకు అంకితమవుతూ దివ్యాంగుల తరపున మాత్రమే కాకుండా ఆపదలో ఉన్న అన్నదాతల కష్టాల్లోనే కాకుండా సామాన్యుల పక్షాన కూడా ఎన్నో పో రాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ అలుపెరుగని పోరాట దీక్షతకు నిదర్శనంగా నిలిచిన వ్యక్తి వికలాంగుడు పెద్దన్న.

**నేడు వికలాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో ప్రత్యేక కథనం :**

కూడేరు మండలం ముద్దలాపురం గ్రామానికి చెందిన నారాయణమ్మ భర్త లేట్ సుబ్బన్నల కుమారుడే వికలాంగుడైన పెద్దన్న. చదువుకునే రోజుల నుంచే సమాజ సేవకు శ్రీకారం చుట్టారు. ఓవైపు వికలాంగుల సమస్యలపై పోరాటం చేస్తూనే మరోవైపు ప్రజా సేవ సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. బడి మానేసిన పిల్లలకు తిరిగి బడిలో చేర్పించడం, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సంగమేశ్వర రథోత్సవం సందర్భంగా భక్తులకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ప్రకృతి ప్రకోపానికి, ప్రభుత్వాల ఆలసత్వానికి గురై నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలని పోరాటాలు ధర్నాలు చేయడం వికలాంగుల పింఛన్ల కొరకు దీక్షలు చేయడం, అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ట్రైసైకిళ్లను ఇప్పించడంతోపాటు పోలియో భారిన ఎవరు పడకూడదన్న సంకల్పంతో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం విశేషం.

**అంచెలంచెలుగా రాష్ట్రస్థాయికి ఎదిగిన వికలాంగుడు పెద్దన్న :** తన విద్యార్థి దశ నుంచి గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు సమాజంలో పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాల గురించి ఎన్నో ఉద్యమాలు చేసి మంచి గుర్తింపు పొందాడు. వికలాంగుడైన సమాజ సేవలో మంచి గుర్తింపు పొందిన పెద్దన్నను పలువురు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ నేతలు అధికారులు, ప్రజలు ప్రశంసించారు. అంచలంచలుగా గ్రామస్థాయి నాయకుడి నుంచి రాష్ట్రస్థాయి నాయకుడిగా వికలాంగుడు పెద్దన్న ఎదిగారు.

**వికలాంగులు పక్షాన వీరోచిత పోరాటం..** .ప్రజల సంక్షేమం కార్యక్రమాల్లో ముందడుగు వేస్తూ వికలాంగులకు స్కాలర్‌షిప్ ఇప్పించడం హాస్టళ్లలో చేర్పించడం స్కూళ్లలో చేర్పించటం వారికి బస్సు పాసులు ఇప్పించడం ట్రైన్ పాసులు సదరం సర్టిఫికెట్లు ఇలాంటి వాటితోపాటు పెన్షన్ల కోసం ధర్నాలు చేస్తూ పెన్షన్లు ఇప్పించడం మ్యారేజ్ ఇన్సెంటివ్ ఇప్పించడం సకలాంగుల విద్యార్థులకు భీమా వంటి వాటిలో సహకారం అందించడం విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించడం రైతులకు పంట నష్ట పరిహారం కోసం ఇన్‌పుట్ సబ్సిడి కోసం ఇన్సురెన్స్ కోసం ఇలా ఎన్నో రకాలుగా ప్రజల పక్షాన ఉండి పోరాటాలు చేసిన వికలాంగుడు పెద్దన్నపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

**.ప్రజా సేవకు వైకల్యం అడ్డురాదు.. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న :** చదువుకుంటున్న రోజుల్లో ప్రజలకు సేవ చేయాలని ఆలోచన ఎక్కువగా ఉండేదని అందుకే నేను వికలాంగుల కొరకు వారికున్న సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేసి ఈ రోజు వికలాంగులు కూడా సమాజంలో తలెత్తుకు తిరిగే విధంగా వారిలో ఉన్నటువంటి ఆత్మనున్యాతా భావాన్ని పోగొట్టి ఏ ఒక్క వికలాంగుడు కూడా నిరుత్సాహ పడకుండా ధైర్యంగా నిలబడగలిగే విధంగా వారి కోసం పని చేశానని పెద్దన్న పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసిన వాటిలోనే చాలా సంతృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరు కూడా ప్రజల కోసం సేవ చేస్తే ప్రజలకున్న కష్టాల్లో పాలుపంచుకునే అవకాశం ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ కూడా సేవ చేయడానికి ముందుకు రావాలని పెద్దన్న అన్నారు. అలాగే స్థానిక మండల కేంద్రంలోని జడ్పిహెచ్‌ఎస్ స్కూల్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు దాదాపు 950 మందికి బాలల భీమాను తన సొంత డబ్బులతో జమ చేయడంజరిగిందని చెబుతూ వైకల్యం ప్రజా సేవకు ఎన్నడూ అడ్డు కాదని పెద్దన్న పునరుద్ఘాటించారు.

## పెంచిన విద్యుత్‌చార్జీలు తక్షణమే తగ్గించాలి
### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు



వినతిపత్రం అందజేస్తు సిపిఐ నాయకులు

శింగనమల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్‌చార్జీలు తక్షణమే తగ్గించాలని సిపిఐ రాష్ట్రసమితి పిలుపు మేరకు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలోధర్నా నిర్వహజంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గృహ అవసరాలకు వాడే విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం 7,192 కోట్లు ఏ విధంగాచెల్లిస్తారో ఒక సారి ప్రబభుత్వంపునరాలోచించాలన్నారు.

గత ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్‌చార్జీలు పెంచడం జరిగిందని, అప్పటి ప్రతిపక్షంలో ఉన్నకూ టమి నేతలు అనేక సందర్భాలలో తాము అధికారంలోకి వస్తేపెంచిన చార్జీలు తగ్గిస్తామని, అంతేకాకుండా భవిష్యత్తులో విద్యుత్‌చార్జీలు పెంచమనిచెప్పడం జరిగిందన్నారు. కానీ నేడు అధికారం లోకి వచ్చి న వెంటనే విద్యుత్‌చార్జీలు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు పేర్కొ న్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్ల ప్ర క్రియను కూడా ఆపాలని లేకుంటే భారత కమ్యునిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. అనంతరం విద్యుత్ అదికారులకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేతమాధు, కె.చంద్రశేఖర్, నారప్ప, చెన్నప్ప, రామాంజి, ఆదెన్న, కుళ్లాయిస్వామి, విజయ్, రామాంజినేయులు, బాల్‌రెడ్డి, జయరామ్ నాయక్, శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య జాతీయ ఆర్గనైజింగ్‌సెక్రెటరీగా ఆప్టా గణపతి రావు ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎజిఎస్ గణపతిరావు సోమవారంకేరళ రాష్ట్రం కొచ్చి నగరంలో జరిగిన అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య (ఎఐపిటిఎఫ్) జాతీయ ఎన్నికల్లో జాతీయ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎన్నికయ్యారని, ఏపి ప్రైమరీ టీచర్స్ అసోషియేషన్ (ఆప్టా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రకాష్‌రావు తెలియజేశారు. జాతీయ స్థాయిలో 25 రాష్ట్రాల్లో 23 లక్షల మంది ప్రాథమిక ఉపాధ్యాయులు సభ్యులు గల ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం ఏఐపిటిఎఫ్ అని ప్రకాష్‌రావు తెలియజేశారు.

కర్ణాటకకు చెందిన బసవరాజు గురికర్‌జా తీయ అధ్యక్షులుగాను, ఒరిస్సాకు చెందిన కమలకాంత్ త్రిపాఠి జాతీయ సెక్రెటరీ జనరల్‌గాను, ఉత్తరప్రదేశ్‌కి చెందిన మనోజ్ కుమార్‌జాతీయ ఆర్థిక కార్యదర్శిగా ఎన్నికయ్యారని, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎజిఎస్ గణపతిరావు ఆర్గనై జింగ్ సెక్రెటరీగా ఎన్నికయ్యారని తెలియజేశారు. జాతీయస్థాయిలో సిపిఎస్ ను పూర్తిగా రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే తమ లక్ష్యమని జాతీయ కార్యవర్గం తెలియజేసింది. ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులకు అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గోపాల్‌రెడ్డి, వెంకటరత్నం శుభాకాంక్షలు తెలిపారు.

## వడ్డెర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
### - వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే వెంకటేషులు


మాట్లాడుతున్న వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే వెంకటేషులు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

జిల్లాలో నెలకొన్న వడ్డెర కులస్తుల సమస్యల పరిష్కా రానికి తనవంతు కృషిచేస్తానని వడ్డెర సంఘం ఉమ్మడి అనం తపురం జిల్లా అధ్యక్షులు కుంచెపు వడ్డే వెంకటే షులు పేర్కొ న్నారు. సోమవారం నగర ంలోని వడ్డెర సంఘం కార్యా లయంలో విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచెపు వడ్డే వెంకటేషులు మాట్లాడుతూ.. ఆదివారం రోజు తన కు పదవి బాధ్యతలు అప్పగించిన శుభ సందర్భంగా అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో వడ్డెర్ల సమ స్యలపై ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా పర్యటించి పరిష్కరించే విధంగా చూసా _నన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ల మురళీ, నగర అధ్యక్షుడు మల్లికా ర్జున, కొట్టాలపల్లి సుధాకర్, అక్కంపల్లి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## హిందూ శంఖారావం సభను విజయవంతం చేయండి.


కరపత్రాలు విడుదల చేస్తున్న విశ్వహిందు పరిషత్ కార్యకర్తలు.

తనకల్లు, డిసెంబర్ 02 ప్రభాతవార్త:

తనకల్లు విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం తనకల్లు రెవిన్యూ మండలంలోని కొక్కంటి క్రాస్ మండల నందు శ్రీ రామాలయం దేవాలయ గుడిలో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా 2025 సంవత్సరం జనవరి 5వ తేదీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూ శంఖారావం మహాసభకు హిందువు లందరూ అక్షలాదిమం దిగా తరలి వెళ్ళే విధంగా ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశము. వీటికి సంభందించినటువంటి కరపత్రాలను వివిధ క్షేత్రాలకు విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ రామచంద్ర, ఏకల్ కుమిది గంగరాజు, రాష్ట్రీయ స్వయం సేవక్ వీర ప్రసాద్, వక్తఃధూర్జడి లక్ష్మీనరసింహ, ఎస్.ఎఫ్.ఎల్ జిల్లా కన్వీనర్ దూర్జడి నరసింహ బాలాజీ, శ్రీనాథ్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Srichand Narang kailash (Old Name) S/o Srichand 6/2 Sai vishal 3 Chitravathi Road.6 Ward Puttaparthi Pin: 515134 A.P Changing my name from Srichand Narang kailash(old Name) to **Srichand kailash** (New Name) Henceforth I am being called an **Srichand kailash** for all Purposes.

**CHANGE OF NAME**

I, TADIMARRI JAFAR VALI (Old name) s/o. Late TADIMARRI DASTHAGIRI SAB, H.No. 1-2-278, Abadpet, Hindupur, Sri Satya Sai District. Changing my name from TADIMARRI JAFAR VALI(Old Name) to **TADIMARRI JAFFAR VALI** (New Name). Henceforth I am being called as **Tadimarri Jaffar** Vali for all purposes.

## మాలల సభలో మందకృష్ణ మాదిగని విమర్శించడం సిగ్గుచేటు
### - ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

నిన్నటిరోజు(ఆదివారం) హైదరాబాద్ పెరెడ్ గ్రౌండ్‌లో జరిగిన మాలల సింహగర్జన సభకు హాజరైన మాల ఎమ్మెల్యేలు,మాలనేతలు మాట్లాడుతూ.. ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగని విమర్శించడం సిగ్గు చేటని అన్నారు. మాలల సింహగర్జన అనిసభ పెట్టుకొని మాలలకు జరుగు తున్న అన్యాయాలపై మాట్లాడకుండా కేవలం మందకృష్ణ మాదిగని టార్గెట్ చేసి, ఆయనను విమర్శిండం సమంజసం కాదన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, సుప్రీం కోర్టు రాజ్యాంగ వ్యతిరేక తీర్పు ఇచ్చిందని మాట్లాడడం కోర్టు ధిక్కారము అవుతుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పును తప్పు పట్టిన వారిపై కోర్టు సుమోటోగా కేసు స్వీకరించి ఆ వక్తలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మనెప్న పాకుల రమేష్, ఉపాధ్యక్షులు బండారు నాగేంద్ర, ఆర్.శ్రీనివాసుల, నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, నగర ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి, ఉపాధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఎఫ్ నాయకులు

## ఆయకట్టు కాలువల పూడిక తీత ప్రారంభం


కాలవలు పూడిక తీత ప్రారంబిస్తున్న దృశ్యం.

శింగనమల డిశంబర్ 2(ప్రభాతవార్త) ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువు ఆయకట్టు కింద ఉన్న చక్రాయపేట, శివపురం, బండ మీద పల్లి, పోతురాజు కాలువ గ్రామాలలోని కాలువలలో పూడికతీత కార్యక్రమాన్ని సోమవారం రైతులు ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు మాట్లా డుతు చెరువు ఆయకట్టు కింద వరి పంట సాగు చేసుకో వడానికి కాలువ లో ఉన్న ముళ్లపదలను, పూటికను తీయడం చాలా సంతోషంగా ఉందని రైతులు ఎమ్మెల్యే బండారు శ్రావణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. టిడిపి నాయకులు బండమీద పల్లి కాయల రమణ యాదవ్, కాయల జయరాముడు, బోయ సత్తి, ఎర్రిస్వామి, రైతులు పెద్ద తిరుపతయ్య, చిన్న తిరుపతయ్య, చెన్నయ్య, గురుస్వామి, ప్రతాప్, రాముడు, నరసింహ రెడ్డి, నారాయణరెడ్డి, చిన్నయ్య, తిరుపాలు, రామన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**MADAKASIRA NAGARA PANCHAYAT**

ULB Name : Madakasira
Address : Commissioner, Madakasira Nagara Panchayat
Telephone No : 9515108814
Email id : mdksnagarapanchayat@gmail.com

| | | |
|---|---|---|
| E- Tender | Water Supply | ASC Grants 5.00 Lakhs |
| Tender Notification No | 165/2024/E1,Dated:02.12.2024 | |
| E-Tender Download Start, Date and Time | 03.12.2024, 10.30 AM | |
| Bid Submission end, Date and Time | 19.12.2024, 05.30 PM | |
| E-Tender Website | https://www.apeprocurement.gov.in | |
| E-Mail ID for Clarifications/ Communication | mdksnagarapanchayat@gmail.com | |

The details of Name of the work, Tender Document, Eligibility Criteria, Bid submission & price Bid opening date and E.M.D. details etc., may be seen on e-procurement place available @ www.apeprocurement.gov.in

sd/- Commissioner, Madakasira Nagara Panchayat

## ఎయిడ్స్ డేపై వ్యాసరచన పోటీలు


: వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్ఎస్ బిఎన్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యార చనపోటీలు నిర్వహిం చారు. విజేతలను ఆర్‌జెడి నాగలింగరె డ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్ రాజు, ఎస్ఎస్‌బిఎన్ విద్యాసంస్థల సెక్రెట రీ నిర్మలమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ బాబాఫక్రుద్దీన్, రామకృష్ణ పాల్గొన్నారు.

## కార్తీక మాసం వారోత్సవాలలో తరిమెల వంశీగోకుల్‌రెడ్డి


పూజా కార్యక్రమంలో తరిమెల వంశీగోకుల్‌రెడ్డి

శింగనమల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో వెలసిన అతిపురాతనమైన శివాలయంలో సోమవారం కార్తీకమా సం ముగింపు వారోత్సవా లలో భాగంగా వైఎస్ ఆర్‌సిపి నాయకులు తరిమెల వంశీగోకుల్‌రెడ్డి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా వినాయకుని పూజ, నవగ్రహాలకు పూజ, హోమం నిర్వహించారు.

04ATP02_04ATP02.qxd 02-12-2024 PM 10:38 Page 1



# దర్గాగా కబ్జా.. అధికార పార్టీ నాయకుడి హస్తం

## - రూ. 2 కోట్ల మున్సిపల్ జాగా

హిందూపురం డిసెంబర్ 2 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటి పరిధిలో ప్రభుత్వ స్థలాల కబ్జా పర్వం కొనసాగుతోంది. ఇటీవల మోతుకపల్లి సమీపంలో పరిగికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న మున్సిపల్ స్థలం ఆక్రమణకు గురైంది. అక్కడ నిరుపయోగంగా ఉన్న నీటి సరఫరా పంప్ హౌస్ గదిని కూల్చివేసి నిర్మాణ పనులు చేపట్టారు. తాజాగా పట్టణంలోని బెంగళూరు రోడ్డు వాల్మీకి సర్కిల్లో దాదాపు రూ. 2 కోట్ల విలువైన మున్సిపల్ స్థలం దర్గాగా కబ్జాకు గురైంది. దీని వెనక అధికార పార్టీకి చెందిన నాయకుడు ఉన్నట్లు ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. దశాబ్దాల కిందట ఈ స్థలంలో మున్సిపల్ సామూహిక మరుగుదొడ్లు ఉండేవి. పదేళ్ల కిందటే టిడిపి అధికారంలో ఉన్న సమయంలో పలుకుబడి ఉపయోగించుకుని ఆ నాయకుడు ఈ స్థలాన్ని ఆక్రమించుకున్నారని విమర్శలు ఉన్నాయి. తదుపరి రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా ఎమ్మెల్సీ ఇక్బాల్, కమిషనర్ వెంకటేశ్వర రావు దీన్ని సీరియస్ గా తీసుకొని తిరిగి ఆ స్థలాన్ని మున్సిపాలిటీ స్వాధీనంలోకి వచ్చేలా చర్యలు తీసుకుని కాపాడారు. రాష్ట్రంలో మరల అధికార మార్పిడి జరిగి టిడిపి నేతృత్వంలోని ప్రభుత్వం రావడం తో హిస్టరీ రిపీట్ అయింది. మరోసారి సదరు నాయకుడు ఈ స్థలాన్ని ఆక్ర మించు కోవ డంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యే బాలకృష్ణ, మున్సిపల్ అధికారులు స్పం దించి కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని వారు కోరుతున్నారు.



ఆక్రమణకు గురైన స్థలం ఇదే

ఆ స్థలం మాదే.. రక్షించుకు ంటాం. వాల్మీకి సర్కిల్ వద్ద ఆక్రమణకు గురైన స్థలం మున్సిపాలిటీకి చెందినదేనని దానిని రక్షించు కుంటామని కమిషనర్ సంఘం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆ స్థలం మున్సిపాల్టీ కి చెందినదని సూచించే బోర్డును ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ జాగాలను ఎవరైనా కబ్జాలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి గృహాల మరమ్మత్తులకు నిధులు మంజూరు..!

## - మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో 1.18 కోట్ల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం

ధర్మవరం, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ధర్మవరం నియోకవర్గంలోని సాంఘీక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులకు రూ.కోటి 18 లక్షల 30వేలు మంజూరైనట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.నియోజకవర్గ పరిధిలోని తాడిమర్రి బాలుర వసతి గృహం, ధర్మవరంఒలని బాలుర వసతి గృహం, బాలికల వసతి గృహాలతోపాటు సాంఘీక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహాల భవనాలు శిథిలావస్తలో ఉండడంతో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజినేయ స్వామి దృష్టికి తీసుకెళ్లి భవనాల మరమ్మత్తు కోసం నిధులు మంజూరు చేయించానని మంత్రి చెప్పారు. నియోజకవర్గంలోని పలు వసతి గృహాల్లోని భవనాలు శిథిలావస్తలో ఉండ డంతో విద్యార్థులు పడుతున్న అవస్థలు చూశానని, ఇలాంటి అసౌకర్యాల నడుమ విద్యార్థులు ఎలా చదువుకుంటారని ఆలోచించి సంబం ధిత శశాఖ మంత్రితో మాట్లాడి మరమ్మత్తుల కోసం వెంటనే నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. ధర్మవరం ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేపడుతానని మంత్రి హామీ ఇచ్చారు.



మంత్రి సత్యకుమార్ యాదవ్

# టీచర్ శైలజ వేధింపులు నుండి కాపాడండి

## కులంపేరుతో కూడా ఇష్టానుసారంగా దూషిస్తుంది - ఆరు నెలలుగా ఆమె వేధింపులను భరించలేకపోతున్నాము - ప్రజా పరిష్కార వేదికలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఆయాలు,వాచ్‌మెన్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

తమను వేధింపులకు గురిచేస్తూ, కులంపేరుతో ఇష్టానుసారంగా దూషిస్తున్న టీచర్ మదమంచి శైలజపై చర్యలు తీసుకోవాలని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వాచ్‌మెన్ నాగరాజు, ఆయాలు లక్ష్మిదేవి, సరోజమ్మ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...తాము జిల్లా కేంద్రంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదేళ్లకు పైగా వాచ్‌మెన్, ఆయాలుగా పనిచేస్తున్నామన్నారు. మరొక ఆయా డ్యూటీకి రాకుండా అప్పుడప్పుడు తన భర్తను పంపిస్తుందని, అతను సరిగ్గా పనిచేయపోయినప్పటికీ వారి పనికూడా తామే చేస్తున్నామన్నారు. అయితే అక్కడ పనిచేస్తున్న టీచర్ మదమంచి శైలజ గత ఆరు నెలలుగా తమను ఉద్యోగం నుంచి తొలగించడానికి వివిధ రకాలుగా వేధింపులకు గురిచేస్తుందన్నారు. ఇక్కడ మీరు ఉండకూడదని, మీకు దిక్కుఉన్నచోట చెప్పుకోండి అని, కులం పేరుతో కూడా ఇష్టానుసారంగా దూషిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వర్కర్‌తో ఇంట్లో పనులు చేయించుకొని, తనకు అనకూలంగా మలచుకొని దాదాపు మూడు నెలల క్రితం ఆమెకు మాకు గొడవ పెట్టి తనపై దాడి చేయించిందని ఆయా లక్ష్మిదేవి వాపోతుంది. అప్పుడు తాను పోలీసు కేసు పెట్టడానికి వెళ్లితే హెచ్ఎం వద్దని సర్దిచెప్పారన్నారు. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువుగా ఉన్నప్పటికీ గత పదేళ్లుగా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా తమ పనులను తాము చేసుకుం టున్నామన్నారు. దీనిపైనే తమ కుటుంబం ఆధారపడిందని, ఎలాంటి కారణాలు లేకపోయినప్పటికీ ఉన్న ఫలంగా తొలగించాలని ప్రయత్నాలు చేయడం బాధాకరమన్నారు. ఆయాలు, వాచ్‌మెన్లను తొలగించాలంటే అందుకు సరైనా కారణం ఉండాలని, అది కూ డా స్కూల్ కమిటీ తీర్మాణం చేసిన తర్వాతనే తొలగిం చాలనే నిబంధన ఉం దని చెబుతున్నప్పటికీ...ఆ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా మీరు ఇక్కడ పనిచేయకూడదని వేధిస్తుందని బోరుమని విలపించారు. ఆ టీచర్ వేధింపులు రోజు రోజుకు ఎక్కువ కావడంతో వాటిని భరించలేక తా ము ప్రజా పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై విచారించి జిల్లా కలెక్టర్ తమకు న్యాయం చేస్తారని, ఆ టీచర్ మీద కూడా చర్యలు తీసుకుంటారని ఆశి స్తున్నామన్నారు. దీనిని బట్టి చూస్తే ఆ టీచర్ తన విధులను నిర్లక్ష్యం చేసి....అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకుంటుందని స్పష్టంగా అర్థం అవుతోంది. అయితే దీనిపైన విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేడాల్సిందే.



కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు రశీదును చూపుతున్న ఆయాలు లక్ష్మిదేవి, సరోజమ్మ, వాచ్‌మెన్ నాగరాజు

# ప్రజల అర్జీలపై అలసత్వం వద్దు..జవాబుదారిగా ఉండాలి

## - భూ సమస్యలపై శ్రద్ధ పెట్టి బాధితులకు న్యాయం చేయండి
## - శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

యల్లనూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొని నేరుగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. రోడ్లు, వీధిదీపాలు, ఫించన్లు, తాగునీరు. విద్యుత్, తదితర అంశాలపై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ముఖ్యంగా గత వైసిపి ప్రభుత్వం భూములు గురించి చేసిన రీ సర్వేలో అవకతవకలు జరిగాయని న్యాయం చేయాలని అర్జీలు రావడం కొస మెరుపు, ప్రజలు, బాధితులు ఇచ్చిన ఫిర్యాదులపై ఎక్కడ నిర్లక్ష్య వైఖరి లేకుండా ప్రతి ఒక్క వినతిపై జవాబుదారీతనం వుండడం తప్పనిసరని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా అర్హులైన పేదలకు బియ్యంకార్డులు అందించడంలో కృషి చేయాలని కోరారు. ప్రతి సంక్షేమ పథకానికి బియ్యంకార్డు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతోందన్నారు. మండలంలో ప్రజలు ఇచ్చిన అర్జీలపై సకాలంలో స్పందించి వేగంగా పరిష్క రించాలని పేర్కొన్నారు. అ లాగే భూ సమస్యలపై నిర్ణీత కాలంలో పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు కొత్తమిద్దె ఓబులేసు, టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాం జినే యులు, సర్పంచు కుళ్లాయ ప్ప నాయుడు, టిడిపి నాయ కు లు రామకృ ష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సదాశివారెడ్డి, డిష్ రాము, రవీంద్రారెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, రఘునాథరెడ్డి, మోహన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.




సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# పోస్టాఫీస్ ఖాతాలకు.. సంక్షేమ పథకాలకు సంబంధం లేదు

## - అలా ఎవరైనా ప్రచారంచేస్తే చర్యలు తప్పవు.. పరిటాల సునీత హెచ్చరిక



కనకదాసు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత



సభ్యత్వ నమోదు కార్యక్రమలో ఎమ్మెల్యే



రోడ్డు పనుల గురించి అడిగి తెలుసుకుంటున్న దృశ్యం

రామగిరి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ఓవైపు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ..ఇంకోవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సోమవారంరాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత బిజి బిజీగా గడిపారు. కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు జయంతి ఉత్సవాలలోభాగంగా రామగిరి మండలం వెంకటాపురంగ్రామంలో కురుబ కులస్తుల ఆధ్వర్యం లోనిర్వహించిన జ్యోతి కళాశాల ప్రదర్శనలో పరిటాల సునీత పాల్గొన్నారు. 36 కుటుంబాలకు కంబళ్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో యల్లమ్మ తిమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రజలను పార్టీ నాయకులను సునీత కలిశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ప్రధానంగా భూ సమస్యలే ఎక్కువగా సునీత దృష్టికి తీసుకొచ్చారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలు ఇతరాత్ర వాటిని ఎమ్మెల్యేకు తెలుపగా ఆమె అన్నింటినీ ఓపిగ్గా విన్నారు. సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి కొన్ని సమస్యలకు పరిష్కారంచూపించారు. మరోవైపు రామగిరి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, నసనకోట ఎంజెపి బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే సునీతను కలిశారు. వారి పాఠశాలలో ఈ నెల 7వ తేదిన జరిగే తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.

**పోస్టాఫీసు ఖాతాల పేరుతో అసత్యప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు :**

పోస్టాఫీసులో అకౌంట్ ఉంటేనే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వర్తిస్తాయంటూ జరుగుతున్న ప్రచారంపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సునీతను పలు గ్రామాల ప్రజలు కలిసిన సమయంలో ఈ ప్రచారం గురించి ఫిర్యాదు చేశారు. ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, గ్యాస్‌సబ్సిడి ఇలాంటి పథకాలు రావాలంటే పోస్టాఫీసులో ఖాతా ఉండాలని తపాలా శాఖ వారితోపాటు కొందరు ప్రచారంచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కానీ, కేంద్ర ప్రభుత్వం నుంచి కానీ ఎలాంటి ఆదేశాలు లేవని ఈ సందర్భంగా సునీత క్లారిటీ ఇచ్చారు. సంక్షేమ పథకాలకు, పోస్టాఫీసు ఖాతాలకు ఏ మంత్రం సంబంధం లేదన్నారు. ఇలాంటి అసత్యప్రచారాలు నమ్మి పోస్టాఫీసుల చుట్టూ తిరగవద్దన్నారు. పోస్టాఫీసులో ఖాతా ఉంటే కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించి వారు సమ్మతిస్తే ఖాతాలు తీసుకోవచ్చు కానీ సంక్షేమ పథకాల పేరు చెప్పి చేయరాదన్నారు.

**సభ్యత్వ నమోదులో మరింత వేగం పెంచండి :**

రామగిరి మండలం కొత్తగాదిగకుంటలో జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి ప్రజలకు సభ్యత్వ నమోదు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. చాలా మందికి దీనిపై అవగాహన లేక సభ్యత్వ నమోదు చేయించుకోవడం లేదన్నారు.

కార్యకర్తలు,నాయకులు గ్రామాల్లో అందరికీ దీని వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించాలన్నారు. సభ్యత్వ నమోదులో రామగిరి ఐదవ స్థానంలో ఉందని, మీరు మొదటి స్థానంలోకి వచ్చేలా కృషిచేయాలన్నారు. మరోవైపు గ్రామంలో 56 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యత లేకపోతే బిల్లులు మంజూరు కావని స్పష్టం చేశారు.

# హంద్రీనీవా కాలువల ద్వారా త్వరలోనే అన్ని చెరువులకు కృష్ణ జలాలను అందిస్తాం ..!

## - ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి - రైతుల కోసం వర్షంలో తడుస్తు హంద్రీనీవా కాల్వలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,



హంద్రీనీవా కాలువల మ్యాప్ ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



హంద్రీనీవా కాలువలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ డిసెంబర్ 2 ప్రభాతవార్త ,

ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృష్ణ జలాలను మడక శిర వరకు తీసుకొస్తా మని చెప్పడం జరిగింద న్నారు. ఎన్నికల్లో నేను ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ గుండ మ్మల తిప్పేస్వామిలతో కలిసి ఎన్నికల్లో భాగంగా సభల్లో అనేకసార్లు నియోజకవర్గం లో ఉన్నటువంటి అన్ని చెరువులకు కృష్ణ జలాలు నింపడమే మా ధ్యేమని నియోజకవర్గ ప్రజలకు రైతులకు హామీ ఇవ్వడం జరిగింద న్నారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాగానే కచ్చితంగా మడకశిరలో ఉన్న టువంటి అన్ని చెరువులకు కృష్ణ జలాలతో నీరును నింపుతామని తెలిపారు. వర్షానికి హంద్రీనీవా కాలువలు గండ్లు పడిన ప్రాంతాలను కాలు వల పూడిక పూడి నటువంటి ప్రదేశాన్ని జంగల్ క్రియోలెన్స్ చేసి మడకశిర నుండి చివరి ఆయకట్టు వరకు ఆంద్రీ . నివా కాలువల ద్వారా కృష్ణ జలాలు అందించడం జరుగుతుందన్నారు . అదేవిధంగా ఎన్నికల సమయంలో సభల్లో హామీలు బైపాస్ కెనాల్ ను పూర్తిచేసే విధంగా చూస్తానని గుండు మల గ్రామానికి వచ్చినప్పుడు సీఎం చంద్రబాబు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే నియోజకవర్గ ప్రజలకు బైపాస్ కెనాల్ నిర్మించడం జరుగుతుందన్నారు . బైపాస్ కెనాల్ను పూర్తి చేస్తే మడకశిర నియోజకవర్గానికి హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణా జలాలు రావడం కొన్ని కిలోమీటర్లు దగ్గరవుతు ందని తెలిపారు. మడకశిర నియోజకవర్గానికి మండల పరిధిలోని ఆర్. అనంతపురం దగ్గర పరిశ్రమలు రాబోతున్నాయని ఇందులో భాగంగానే అగలి మండలం గాయత్రి కాలనీలో కూడా అనేక పరిశ్రమలు రాబోతున్నాయని వారు తెలిపారు .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుండుమల గ్రామానికి పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి వచ్చినప్పుడు కూడా హామీ ఇవ్వడం జరిగిందని అసెంబ్లీలో కూడా మడకశిర వరకు కృష్ణ జలాలు నీరు అందివ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మడక శిర మం డల పరిధిలోని గొల్లపల్లి సమీపం లో ఉన్నటువంటి హంద్రీనీవా కాలువ పంపు హౌస్‌లో పరిశీలించారు .

ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండ మల తిప్పేస్వామిలు . హంద్రీనీవా అధికారులు ఇంజనీరులతో పాటు ఇతర అధికారులతో కలిసి హంద్రీనీవా కాల్వకు సంబంధించిన మ్యాప్ ను పరిశీ లించి పనులకు చెందిన నిధులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత జగన్ ప్రభుత్వ పాలనలో జంగల్ క్లియరెన్స్ హంద్రీనీవా కాలువలకు చెం దిన పనులు చేసేందుకు ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని జగన్ ప్రభుత్వం పై వారు మండిపడ్డారు, గత ప్రభుత్వంలో సాంద్రీనీవా కాలువల పుడికలు తీయడానికి బిల్లులు మం జూరు కాక పోవడంతో పనులు నిలుపుదల చేసినట్లు చెప్పారు. హంద్రీనీవా కాలువల్లో పూడికలను తీయడం పూర్తి అయితే రైతులకు, ప్రజలకు నీటి కొరత లేకుండా ఉండదని హంద్రీనీవా అధికారులు చెప్పారు. హంద్రీనీవా కాలువలలో పూడికను తీసి త్వరలోనే ఐదు మండలాల్లో ఉన్నటువంటి అన్ని చెరువులకు హంది నీవు కాలువల ద్వారా కృష్ణా జలాలను అందించడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి . హంద్రీనీవా అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్లు రాజ్ స్వరూప్ ,శ్రీనివా సులు. మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ . దాసిరెడ్డి . మద్దనకుంటప్ప . డి ఈఈ లు రాఘవేంద్ర . వెంకటరమణ . ప్రసాద్ . ఏ ఈఈ లు నాగార్జున బాలకిషోర్ ఖి ముస్తఫా .కళ్ళు మరి సర్పంచ్ నాగరాజు . వైబిహల్లి సర్పంచ్ రామాంజి . నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# టిడిపి శాశ్విత సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని యల్లనూరు మండల కేంద్రంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆన్‌లైన్‌లో లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్విత సభ్యత్వంను తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టిడిపి శాశ్విత సభ్యత్వం తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.తెలుగు జాతిఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన టిడిపిలో శాశ్విత సభ్యత్వం తీసుకోవడం గౌర్వంగాఉందన్నారు. పరిపాలన దక్షిత భవిష్యత్ విజను రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు సారథ్యంలో యువతకు మార్గ దర్శి పోరాట పటిమతో ప్రతిపక్షానికి ముచ్చెమటలు పట్టించిన నాయకుడు, కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటుచేసి మా యువతరానికి స్ఫూర్తి జాతీయ టీడీపీ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ నేతృత్వంలో ప్రజల కోసం పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు.




శాశ్విత సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# రైతుల శిక్షణ కేంద్రం భవనాన్ని అందుబాటులోకి తీసుకువస్తాం..ఎమ్మెల్యే



భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 02 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం మండలం గరుడాపురం గ్రామ పరిధిలోని 2016 లో రూ. 60 లక్షల తో నిర్మించి ప్రారంభమైన నియో జకవర్గంలోని వెటర్నరీ రైతులకు శిక్షణ కల్పించేందుకు ఏర్పా టు చేసిన భవనాన్ని వాడుక లోకి తీసుకురాకపోవడంతో ఆ భవనంలోని విద్యుత్ తీగలు, మోటార్ మరియు ఇతర సామాగ్రి కూడా ఎత్తుకెళ్ళి పోయారు. సోమవారం స్థానిక నాయకులు వెటర్నరీ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు శిక్షణ కేంద్ర భవనాన్ని పరిశీలించి అక్కడ రైతులకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు భవనాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు చేపట్టాల్సిన సదుపాయాలు ఏమిటి అని సంభందిన అధికారులతో చర్చించి తగిన ఎస్టిమేషన్లు వేసి సంభందిత శాఖకు పంపాలని అదేవిధంగా మంత్రి అచ్చం నాయుడు దృష్టికి తీసుకెళ్ళి శిక్షణ కేంద్రానికి అవసరమైన విద్యుత్ సౌకర్యం, నీటి వసతి, రహదారి సౌకర్యం కల్పించి వీలైనంత త్వరగా ఈ ప్రాంత రూతులకు మెరుగైన శిక్షణ సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు భరోసా ఇచ్చారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రి జయంత్‌చౌదరిని కలిసిన ఎంపి అంబికా లక్ష్మినారాయణ



కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారా యణ ఢిల్లీలో కేంద్ర నైపుణ్య అభివృద్ధి (స్కిల్ డెవలప్‌మె ంట్) మంత్రి జయంత్‌చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అంది ంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో నైపుణ్య అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయాలని, అనేక మంది నిరుద్యోగులకు ఈ నైపుణ్య అభివృద్ధి సంస్థల ను ఏర్పాటు చేయాలని, తద్వారా అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, జిల్లాలో సూర్య రశ్మిని ఉపయో గించుకొని స్వచ్ఛమైన ఇంధన పర్యవరణ వ్యవస్థ ద్వారా విద్యుత్ ఉపయోగి ంచుకోవాలని వారికి కావాల్సినటువంటివి నైపుణ్య శిక్షణ సంస్థలు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీనికి మ ంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో శిక్షణ అభివృద్ధి ద్వారా నిరు ద్యోగులకు ఎక్కువశాతం అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పింపిణీ



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పిం పిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

కనేకల్లు, డిసెంబర్ 02 ప్రభాతవార్త:

కనేకల్లు మండలం ఎన్. హనుమంతరావు గ్రామా నికి చెందిన సన్నప్పరెడ్డి దేవ దాసు కు మఖ్యమంత్రి సహా య నిధి నుండి అందిన ఆర్థిక సహా యాన్ని రాయదుర్గం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అందించారు. సో మవారం ఆయన రాయదుర్గంలోని తన నివాసంలో లబ్దిదారుడికి రూ.19,200 చెక్కును కాలవ శ్రీనివాసులు అందించారు.

# ముచ్చుకోట రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే జె.సి



గేటు ఎత్తి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

పెద్దపప్పూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సోమ వారం పెద్దపప్పూరు మండలంలో పర్యటించా రు. ఈ సందర్భంగా ఆయన మండల ంలోని ముచ్చు కోట రిజర్వాయర్‌కు హెచ్ ఎల్‌సి కాలువ గేటు ఎత్తి నీటి ని విడుదల చేశారు. ముచ్చు కోట రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.